జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

గురువారం 15, జనవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

## కన్నుల పండుగగా గోదాదేవి--
# రంగనాయకుల కల్యాణం



6లో..



# ఘనంగా భోగి పండుగ సంబరాలు

## -చిన్నారులకు భోగి పండ్లు -ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ప్రజా జ్యోతి ఎల్బినగర్ ప్రతినిధి భోగి పండుగ సందర్భంగా గడ్డిఅన్నారం డివిజన్ మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వివేకానంద బస్ స్టాప్ వద్ద నిర్వహించిన భోగి మంటల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి . ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ భోగి మంటలు మీ జీవితంలోని అశాంతిని దగ్ధం చేసి,భోగ భాగ్యాల తో నింపాలని,సంక్రాంతి సరికొత్త వెలుగు లను ఇవ్వాలని,కనుమ కమని య్యమైన ఆనందాలను కలుగచేయాలని కోరారు . అనంతరం చిన్నారులకు భోగి పండ్లు పోయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రమేష్ ముదిరాజ్,డివిజన్

వివరాలు 3లో..





## చిన్నారులకు పతంగులను పంపిణీ చేసిన పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

కూకట్ పల్లి, జనవరి 14 (ప్రజా జ్యోతి) : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాపి రెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పతంగులను (గాలిటాలను) బుధవారం శేలింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, బస్తి వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహులు ముదిరాజ్, పేర్ని ధర్మారావు, ఏ ప్రభాకర్, రా పోల్ తిరుపతిరెడ్డి, పి శంకర్ రెడ్డి, తాటికిరణ్, వనం ఆంజనేయులు, ఎం కనకా రెడ్డి, గోపా ల్ శ్యామల నర్సిరెడ్డి, దాకూరు తిరుపతిరెడ్డి, హెచ్ రాజు రెడ్డి, మల్లేష్ మేస్త్రి, గజేంద్ర రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సత్యనారాయణ, ఐలయ్య, వెంకటేష్, మల్లికా

వివరాలు2లో..

## రాజ్యాధికారం వైపు యాదవులు
# అడుగులు వేయాలి

**-మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**
**-బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్**



శేరిలింగంపల్లి,జనవరి 14 (ప్రజాజ్యోతి): యాదవులు రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ అన్నారు. హైదారాబాద్ హబ్సిగూడ లోని ఏఎన్ఆర్ గార్డెన్ లో యాదవ విజన్ కిరణ్ యాదవ్,మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్,చిన్న శ్రీశైలం యాదవ్ ,జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, హైదరాబాద్ ఎంపీ కంటెస్టెంట్ గడ్డం శ్రీనివాస్ యాదవ్, అంబర్పేట్, శ్రీనివాస్ యాదవ్, పృథ్వీరాజ్ యాదవ్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి న నూతనంగా ఎన్నికైన సర్పంచులను సన్మాన కార్యక్రమానికి

వివరాల5లో..



## మాదకద్రవ్యాల పై ఉక్కుపాద మోపిన
# కూకట్ పల్లి పోలీసులు

**చాకచక్యంగా వ్యవహరించి 21 కిలోల గంజాయి, ఒక మొబైల్ స్వాధీనం**

వివరాల7లో..

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

## - గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ సాయిబాబా, తాడిబోయిన రామస్వామి



**శేరిలింగంపల్లి,జనవరి 14 (ప్రజాజ్యోతి):** మన సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ,తృతీయ 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా బుధవారం మియాపూర్ లో గల టిఎస్ నగర్,స్టాలిన్ నగర్,వేముకుంట మహిళా భవన్ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ...పరిశుభ్రత,ఆరోగ్యం,అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి,సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరంకూడా మన ప్రాచీన సంస్కృతి , సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యం పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక భంగిమలలో పనిచేయవలసి ఉంటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. ఈ పోటీలలో 60 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్ళు చంద్రకళ,రాణి,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకుడు వినయ్ ముదిరాజ్

**బాలానగర్, జనవరి 14 (ప్రజా జ్యోతి) :** తెలుగువారి అతిపెద్ద పండుగ, మకర సంక్రాంతిని పురస్కరించు కుని కూకట్‌పల్లి నియోజ కవర్గ కాంగ్రెస్ నాయకులు కుక్కల వినయ్ ముదిరాజ్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వినయ్ ముదిరాజ్ మాట్లా డుతూ “సంక్రాంతి అంటేనే రైతుల పండుగ. మన పల్లెలు పాడిపంటలతో కళకళ లాడాలని, అన్నదాతల ముఖాల్లో చిరునవ్వు చూడటమే మన అందరి లక్ష్యం కావాలి” అని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే ఈ పండుగ పాడిపంటల వృద్ధికి చిహ్నమని ఆయన కొనియాడారు. పండుగ పూట ప్రజలకు ఆయన పలు సూచనలు చేశారు. నగర జీవితంలో బిజీగా ఉండే ప్రతి ఒక్కరూ తమ సొంత ఊర్లకు వెళ్లి, కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి పండుగను ఆనందంగా జరుపుకోవాలి. పండుగ ముగించుకుని తిరిగి నగరానికి వచ్చేటప్పుడు వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని, అందరూ క్షేమంగా చేరుకోవాలని కోరుకున్నారు. మన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఈ ముగ్గుల పండుగను చిన్నా పెద్దా తేడా లేకుండా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి ఇంటికి సుఖశాంతులు, అష్టైశ్వర్యాలు చేకూర్చాలని వినయ్ ముదిరాజ్ ఆకాంక్షించారు.



# ప్రతి నియోజకవర్గానికి ఒక జర్నలిస్టుకు కార్పొరేటర్ అవకాశం కల్పించాలి

## - భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం గౌడ్ డిమాండ్

**సికింద్రాబాద్ / బోయిన్‌పల్లి, జనవరి 14 (ప్రజా జ్యోతి):** రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈసారి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఒక డివిజన్‌కు ఒక జర్నలిస్టుకు కార్పొరేటర్‌గా అవకాశం కల్పించాలని భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం గౌడ్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా నిలిచిన మీడియాకు తగిన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ప్రజల సమస్యలను ముందుగా గుర్తించేది జర్నలిస్టులేనని, వాటి పరిష్కారానికి మార్గం చూపించేది కూడా జర్నలిస్టులేనని పేర్కొన్నారు. జర్నలిస్టుల సూచనలు, నివేదికల ఆధారంగానే అధికారులు, ప్రజాప్రతినిధులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి అంశాలపై ఒక జర్నలిస్టుకు ఉన్న అవగాహన మరెవరికీ ఉండదని, గ్రామీణ, పట్టణ నియోజకవర్గాల్లో ప్రజలతో నిత్యం మమేకమై ప్రజాభిప్రాయాన్ని నిజాయితీగా ప్రతిబింబించే సామర్థ్యం జర్నలిస్టులకు ఉందని సత్యం గౌడ్ స్పష్టం చేశారు. యూనిఫాం లేకుండా, స్థిర జీతాలు లేకున్నా నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తున్న జర్నలిస్టులకు రాజకీయ అవకాశాలు కల్పిస్తే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలరని తెలిపారు. ఇప్పటివరకు కొన్ని నియోజకవర్గాలకే పరిమితమైన అవకాశాలు ఈసారి రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో జర్నలిస్టులకు కల్పించాలని రాజకీయ పార్టీలు ఆ దిశగా ఆలోచించాలని ఆయన కోరారు. ఇలా చేస్తే రాజకీయాల్లో అభివృద్ధి, పారదర్శకత మరింత పెరుగుతుందని జర్నలిస్ట్ సంఘలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయని చెప్పారు. ఈ అంశంపై రాజకీయ పార్టీల అధిష్టానాలు ఎలా స్పందిస్తాయో, జర్నలిస్టులకు వాస్తవంగా ఎలాంటి అవకాశాలు కల్పిస్తారో వేచి చూడాల్సి ఉన్నప్పటికీ, ఈ డిమాండ్ మాత్రం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంటోందని సత్యం గౌడ్ తెలిపారు.



# న్యూబోయినపల్లీలో ఘనంగా భోగి మంటలు, పలు ప్రాంతాల్లో పతంగుల పంపిణీ: జంపన ప్రతాప్





**బోయిన్‌పల్లి, జనవరి 14 (ప్రజా జ్యోతి):** సంక్రాంతి సంబరాల్లో భాగంగా న్యూ బోయినపల్లీ బాపూజీనగర్‌లోని నల్ల పోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా భోగి మంటలు వేశారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై భోగి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ ప్రజల మధ్య ఐక్యతను, ఆనందాన్ని పెంపొందించే పర్వదినమని అన్నారు. ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆరోగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అజిత్ కళ్యాణ్, రామరావు, పుట్టి నరసింహ, ప్రేమ్ ముదిరాజ్, పవన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చిన్నతోకట్ట బస్తీలో ముకేశ్ యాదవ్ ఆధ్వర్యంలో చిన్నారులకు పతంగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పతంగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ బస్తీవాసులు పాల్గొన్నారు. జేపీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కడక్‌పూర్‌లో చోటు ఆధ్వర్యంలో, పెన్షన్‌లైన్‌లో ఆజాం ఆధ్వర్యంలో కూడా పతంగుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు.

# చిన్నారులకు పతంగులను పంపిణీ చేసిన పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి, జనవరి 14 (ప్రజా జ్యోతి) :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాపి రెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పతంగులను(గాలిటాలను) బుధవారం శేలింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కేపూడి గాంధీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, బస్తి వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహులు ముదిరాజ్, పేర్ని ధర్మారావు, ఏ ప్రభాకర్, రాపోల్ తిరుపతిరెడ్డి, పి శంకర్ రెడ్డి, తాటికిరణ్, వనం ఆంజనేయులు, ఎం కనకా రెడ్డి, గోపాల్ శ్యామల నర్సిరెడ్డి, దాకూరు తిరుపతిరెడ్డి, హెచ్ రాజు రెడ్డి, మల్లేష్ మేస్త్రి, గజేంద్ర రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సత్యనారాయణ, ఐలయ్య, వెంకటేష్, మల్లికార్జున్, లక్ష్మారెడ్డి, ప్లంబర్ యాదగిరి, చింటూ, పెద్ద ఎత్తున అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ యాదవ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**మేడ్చల్, జనవరి 14(ప్రజాజ్యోతి):** ముగ్గు వేయడం కూడా ఓ కళ అని యువకుడు నురగాను లోకేష్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని సోమారం గ్రామంలో బుధవారం నురగాని లోకేష్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పలువురు గ్రామానికి చెందిన మహిళలు,యువతులు ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి ముగ్గురు వేశారు. ఈ ముగ్గుల పోటీలలో ప్రతిభ కన బరిచిన మహిళలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో నురగాని బిక్షపతి యాదవ్, మాజీ సర్పంచులు సత్యనారాయణ యాదవ్, తిరుపతి యాదవ్, నర్సింహ యాదవ్, వెంకటేష్ యాదవ్, నవీన్ యాదవ్, పవన్ యాదవ్లు పాల్గొన్నారు.

## పండుగను ఆనందంగా జరుపుకోవాలి: పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు చంద్రారెడ్డి




**కూకట్ పల్లి, జనవరి 14 (ప్రజా జ్యోతి) :** సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని పాపిరెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు . బుధవారం నుంచి ప్రారంభమైన సంక్రాంతి పండుగలో భాగంగా చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బస్తీలోని చిన్నారులకు పతంగుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పతంగులు ఎగరవేసే ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటిస్తూ ఎగరవేయాలి అన్నారు. ముఖ్యంగా ప్రమాదకరమైన చైనా మాంజాను నిషేధించాలని సూచించారు. కార్యక్రమంలో నరసింహులు ముదిరాజ్ , పేర్ని ధర్మారావు, ఏ ప్రభాకర్ రాపోల్ తిరుపతిరెడ్డి, పి శంకర్ రెడ్డి తాటికిరణ్, వనం ఆంజనేయులు, ఎం కనకా రెడ్డి, గోపాల్ శ్యామల నర్సిరెడ్డి, దాకూరు తిరుపతిరెడ్డి, హెచ్ రాజు రెడ్డి, మల్లేష్ మేస్త్రి, గజేంద్ర రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సత్యనారాయణ, ఐలయ్య, వెంకటేష్, మల్లికార్జున్, లక్ష్మారెడ్డి, ప్లంబర్ యాదగిరి, చింటూ పెద్ద ఎత్తున అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం

### -మాజీ ఎంపీటీసీ రవి నాయక్





**మేడ్చల్, జనవరి 14(ప్రజాజ్యోతి):** మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని మాజీ ఎంపీటీసీ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాలోత్ అంకిత రవి నాయక్ అన్నారు. బుధవారం ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధి రాజబొల్లారం తాండ గ్రామంలో వారి ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ లో ఐదు టీమ్ లు పాల్గొన్నట్లు తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గెలుపొందిన పవన్ టీమ్ కు ట్రోఫీ కప్ తోపాటు రూ. 5వేల నగదు బహుమతి, రన్నర్ గా నిలిచిన అజయ్ టీమ్ కు ట్రోఫీ కప్ తోపాటు రూ. 2 నగదును బహుమతిని మాలోత్ రవి నాయక్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటూ క్రీడల పై దృష్టి సారించాలన్నారు. మానసిక ఒత్తిళ్లను దూరం చేయడానికి క్రీడలు తోడ్పాటును అందిస్తాయన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మలోత్ సాయికుమార్,రాజ్ కుమార్,గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు.

## భోగి--సంక్రాంతి సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, సీఐ వెంకటేశ్వర్లును సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**కుత్బుల్లాపూర్ జనవరి 14(ప్రజా జ్యోతి)** భోగి మరియు సంక్రాంతి పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు పీ ఏ సీ చైర్మన్ ఆరేకపుడి గాంధీ తోపాటు జగద్గిరి గుట్ట పోలీస్ స్టేషన్ సిఐ వెంకటేశ్వర్లు మర్యాదపురకంగా కలిసిన మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ ఈ సందర్భంగా వారికి శాలువతో సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పతెం మహేష్ వెంకట కృష్ణ లాలన్ తదితరులు వారిని కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలపడం జరిగినది.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ పార్టీ ప్రత్యామ్నాయం అనే భావన ప్రజల్లో వచ్చింది



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 14 (ప్రజాజ్యోతి)** సిపిఐ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై సిపిఐ పార్టీలోకి చేరడం జరుగుతుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డిలు అన్నారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావి నారాయణరెడ్డి కాలనీ పేస్ 3 లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు సిపిఐ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డిలు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రత్యామ్నాయమని ప్రజలు భావిస్తున్నారన్నారు. సిపిఐ పార్టీ అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తుందన్నారు. తమకు పదవులు ముఖ్యం కాదని ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్యమన్నారు. కార్మికులు కష్టజీవులు కూలీలు వీరి సమస్యలపై సిపిఐ పార్టీ అలుపెరుగని పోరాటాలు నేటికీ కొనసాగిస్తుందన్నారు. తమ సమస్యలు పరిష్కారం కావాలంటే కేవలం సిపిఐ పార్టీతోనే సాధ్యం అనే భావనలో వారు ఉన్నారన్నారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండలం తట్టిఅన్నారం లక్ష్మీ గణపతి కాలనీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ డిగ్నిటీ హౌసింగ్ కాలనీ నివాసితులు మహమ్మద్ బాగ్దాద్, మనోజ్ సింగ్, శంషుద్దీన్, అజీమ్ జానీ, జమాల్,యూసఫ్ తో పాటుగా పలువురు ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డి సమక్షంలో సిపిఐ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానం పలికారు. అనంతరం రవీంద్ర చారి మాట్లాడుతూ శ్రామిక వర్గ దృక్పథంతో సోషలిజమే లక్ష్యంగా నిరంతరం ప్రజా సమస్యల మీద పోరాటం చేసిన సిపిఐ పార్టీలో చేరటం అంటే ప్రజల పట్ల నిజాయితీ సిద్ధాంతం పట్ల నమ్మకం ఉన్నవాళ్లు మాత్రమే సిపిఐ పార్టీ నీడలో ఉంటారన్నారు. పార్టీలో చేరిన వారికి తాను అభినందనలు తెలియజేస్తున్నానని,వారికి అన్ని విధాలుగా అండదండలు అందిస్తామన్నారు. అనంతరం ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ సాయుధ రహితంగా పోరాట స్ఫూర్తితో అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలో సిపిఐ భూ పోరాటాలు చేసి వేల మంది పేద ప్రజలకి నీడ కల్పించిందన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బతి లక్ష్మణ్, అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యదర్శి అజ్మీర్ హరి సింగ్ నాయక్, బి ఓ సి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్, మాన, సైదులు ముదిరాజ్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భోగి పండుగ సంబరాలు

**-చిన్నారులకు భోగి పండ్లు**

**-ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**





**ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి** భోగి పండుగ సందర్భంగా గడ్డిఅన్నారం డివిజన్ మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వివేకానంద బస్ స్టాప్ వద్ద నిర్వహించిన భోగి మంటల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి . ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ భోగి మంటలు మీ జీవితంలోని అశాంతిని దగ్ధం చేసి, భోగభాగ్యాలతో నింపాలని, సంక్రాంతి సరికొత్త వెలుగులను ఇవ్వాలని, కనుమ కమనియ్యమైన ఆనందాలను కలుగచేయాలని కోరారు .అనంతరం చిన్నారులకు భోగి పండ్లు పోయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రమేష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, రవిచారి ,గజం గోవర్ధన్, యదాశంకర్, ప్రదీ ప్, నర్సింహారావు, విజయలక్ష్మి, వీక్కీసు ధీర్, నాగిరెడ్డి మరి యు పలు కాలనీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆకర్షణగా నిలిచిన సాత్విక వేసిన ముగ్గు

**మేడ్చల్, జనవరి 14 (ప్రజాజ్యోతి):** గంగిరెద్దులు, కొబ్బరి చెట్లు, మామిడాకులు, పూల తోరణాలుతో మాసాని సాత్విక వేసిన ముగ్గు అందరిని ఆకర్షింపజేసింది. బుధవారం ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని ఎల్లంపేట గ్రామంలో సంక్రాంతి పండుగ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో స్థానిక మహిళలు, యువ తులు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. ఎల్లంపేట్ కు చెందిన మాసాని సాత్విక శ్రీకా ంత్ వేసిన ముగ్గు అందరూ వేసిన రంగవల్లుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముగ్గుల పోటీలు మహిళలలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి దోహద పడతాయని పలు వురు నాయకులు అన్నారు. ఈ సందర్భంగా మాసాని సాత్విక శ్రీకాంత్ మాట్లాడుతూ.. ముగ్గుల పోటీలో పాల్గొని సంక్రాంతి నేపథ్యంతో తాను వేసిన రంగవల్లి ఆకర్షణగా నిలవడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు భాస్కర్ యాదవ్, ఆకిటి నవీన్ రెడ్డి, రాజ మల్లారెడ్డి, యువజన విభాగం నాయకుడు మాసాని శ్రీకాంత్, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# భోగి మంటలు సాంప్రదాయాల హరివిల్లు: అనిల్ కుమార్ యాదవ్

**- శేరిలింగంపల్లి ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన అనిల్ కుమార్ యాదవ్**





**శేరిలింగంపల్లి, జనవరి 14 (ప్రజాజ్యోతి):** సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ పుడమి తల్లి పసిడి పంటలు అందించంగా.. ప్రకృతమ్మ సింగారించుకుని పండుగ పర్వదినానికి స్వాగతం పలుకుతూ మసీద్ బండ గ్రామ యువకుల ఆధ్వర్యంలో భోగి మంట కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్‌లి ముఖ్య అతిథిగా పాల్గొని భోగి జ్యోతిని వెలిగించారు. మహేష్ బొంగురు, మహేందర్ కోడిచర్ల బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యమానికి గ్రామ పెద్దలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ బొమ్మల కొలువులు,హరిదాసుల కీర్తనలు,గంగిరెద్దుల విన్యాసాలు మన సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక, సకల సౌఖ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమ ఏర్పాటుకు సహకరించిన బల్దియా కార్మికులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ సామెల్ కార్తీక్, ఆజాం,గోపాల్, కల్యాణ్, శ్రీశైలం, ప్రశాంత్, ఇమ్రాన్, ఆకాష్, బ్రహ్మం యువజన,విద్యార్థి విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవ ప్రస్థానం ఉద్యమకారుల సంక్షేమమే లక్ష్యంగా వారి సమస్యల అధ్యయనానికి తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమకారుల సంక్షేమ కమిటీ ఏర్పాటు



**కుత్బుల్లాపూర్ జనవరి 14(ప్రజా జ్యోతి )** రెండు దశాబ్దాలుగా తెలంగాణ సాంస్కృతిక వికాసానికి, చారిత్రక వారసత్వ సంపద పరిరక్షణకు, వివిధ వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తోన్న తెలంగాణ జాగృతి రాష్ట్రంలోని అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అడుగులు వేయనున్నది. తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం బ్లూ ప్రింట్ రూపొందించడంలో నిమగ్నమయ్యింది. జాగృతి జనంబాటలో భాగంగా ప్రజాక్షేత్రంలోకి వెళ్తోన్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత ఉద్యమకారులు, వివిధ వర్గాల ప్రజల నుంచి తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వం అవసరమని సూచనలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రస్ఫుటింపజేసేలా రాజకీయ కార్యాచరణ ప్రకటిస్తానని.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో స్వీయ రాజకీయ శక్తిగా నిలుస్తామని కవిత స్పష్టం చేశారు. ప్రజాస్వామిక పద్ధతిలో అన్నివర్గాల ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలింపజేస్తూ కమిటీలు ఏర్పాటు చేసి వాటి నివేదికల ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమకారుల సంక్షేమ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ లో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి మరియు వారి సమస్యల పైన ఏర్పాటు చేసిన అధ్యాయన కమిటీ కి తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు మరియు కుత్బుల్లాపూర్ జాగృతి నాయకులు శీలం వీరేందర్ కుమార్ ఎంపిక అయ్యారు. ఈ స్టీరింగ్ కమిటీ లో తెలంగాణ జాగృతి ములుగు జిల్లా అధ్యక్షులు సంగావత్ రాజేష్ నాయక్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండు రంగారెడ్డి,తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ సభ్యులుగా ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారుల సమస్యలపై అధ్యయనం చేసే అవకాశాన్ని తనకి అందించినందుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సంక్షేమం మరియు రాష్ట్ర భవిష్యత్ దిశానిర్దేశంపై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కమిటీ ప్రత్యేక కార్యాచరణను నివేదిక రూపకల్పన చేపట్టింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఉద్యమకారులుకు వారి ఆకాంక్షలు ఎంతవరకు నెరవేరాయి అనే అంశంపై సమీక్ష నిర్వహించి స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారుల ప్రస్తుత జీవన స్థితిగతులు, వారికి అందాల్సిన ఫలాల ఎంతవరకు అందాయి అనేదానిపై దృష్టి సారించింది ఈ కమిటీ. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర అధ్యయనం చేసి, ఉద్యమకారుల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ఒక పక్కా బ్లూ ప్రింట్ నూ రూపొందించడం జరుగుతుందని తెలంగాణ ఆత్మ గౌరవ ప్రస్థానాన్ని మరింత ముందుకు తీసుకవెళ్లేందుకు, ఉద్యమకారులందరికీ తగిన గుర్తింపు మరియు సంక్షేమం దక్కేలా చూడటమే తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రధాన లక్ష్యం అని ఉద్యమకారుల సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో తయారుచేసిన నివేదికలను ఈనెల 17వ తేదీన జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్ అధ్యక్షతన నియమించిన స్టీరింగ్ కమిటీకి సమర్పిస్తారు. స్టీరింగ్ కమిటీ నివేదికపై జాగృతి రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గం మరోసారి సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై అందరి అభిప్రాయలను పరిగణలోకి తీసుకొని నిర్ణయం తీసుకుంటుంది.

## తెలుగు ప్రజలందరికి భోగి, సంక్రాంతి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు:తెలంగాణ రాష్ట్ర న్ ఎస్ యూ ఐ నాయకుడు గొల్ల జాన్



**కుత్బుల్లాపూర్ జనవరి 14(ప్రజా జ్యోతి)** తెలుగు ప్రజల పండుగలలో అత్యంత విశిష్టమైన భోగి, సంక్రాంతి, మకర సంక్రాంతి పర్వదినాల సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర న్ ఎస్ యూ ఐ నాయకుడు గొల్ల జాన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ అనేది రైతుల కష్టానికి ప్రతిఫలంగా నిలిచే పండుగగా, ప్రకృతి--మనిషి మధ్య అనుబంధాన్ని ప్రతిబింబించే మహత్తర పర్వదినంగా ఆయన పేర్కొన్నారు. మూడు రోజుల పండుగల్లో తొలి రోజు భోగి ధనుర్మాసానికి ముగింపు పలికే పర్వదినంగా, కొత్త జీవనానికి ఆహ్వానం పలికే శుభసూచకంగా భావిస్తారు. రెండోరోజు మకర సంక్రాంతి నాడు సూర్యుడు ఉత్తరాయణంలో ప్రవేశించడం ద్వారా ప్రజల జీవితాల్లో వెలుగు, సంతోషం, శుభఫలితాలు నిండాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకొని వ్యవసాయ రంగ అభివృద్ధికి అనేక సంస్కరణలు అమలు చేస్తోందని, రైతులు ఆనందంగా సంక్రాంతి పండుగను జరుపుకునేలా చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా, సాగునీటి ప్రాజెక్టులు, పంటలకు గిట్టుబాటు ధరలు వంటి అంశాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆనందంగా వేడుకలు జరుపుకుంటూ, సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పేదలు, రైతుల, కార్మికుల జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. చివరిగా, భోగి, సంక్రాంతి, మకర సంక్రాంతి పర్వదినాలు ప్రతి ఇంటా ఆనందాన్ని, ఐక్యతను, శ్రేయస్సును నింపాలని కోరుకుంటూ మరోసారి రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# హయత్ నగర్ రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 14 (ప్రజాజ్యోతి)** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన పద్మశాలి కులానికి చెందిన గంజి అశోక్ కుమారుడు ఉమాకాంత్ పల్సర్ బైక్ ( టీఎస్ 07 ఈ కే 0177) నడుపుతుండగా గంజి అశోక్ వెనుక వైపు కూర్చున్నాడు. తండ్రి కొడుకులిద్దరూ తమ స్వగ్రామం వెళ్లడానికి మునగనూరు గ్రామం నుండి బయలుదేరి విజయవాడ జాతీయ రహదారి పెద్ద అంబర్పేట్ వైపు ప్రయాణిస్తున్న క్రమంలో సీతారాంపురం కమాన్ సమీపంలోకి చేరుకోగానే, మరో సుజుకి యాక్సెస్ బైక్ ( టీజీ09ఏ కె టి/ ఆర్ 9363) వీరి వాహనాన్ని బలంగా ఢీకొట్టింది ఈ ఘటనలో గంజి అశోక్ తీవ్ర గాయాల పాలై ఘటనా స్థలంలోనే దుర్మరణం పాలయ్యాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నామని, పోస్టుమార్టం నిమిత్తం మృ తదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపారు.

# సొంత నిధులతో బోరు.. తీరిన నీటి సమస్య

**-బోరు వేయించిన చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి**



**చేవెళ్ల జనవరి 13(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, చేవెళ్ల పిఏసిఎస్ మాజీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి సొంత నిధులతో బోరు వేయించి తమ దాతృత్వాన్ని చాటారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దామరగిద్ద 10 వార్డులో నీటి సమస్య ఉందని తమ దృష్టికి రాగానే బుధవారం తమ సొంత నిధులతో బోర్ మోటర్ పంపించి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. చాలా రోజులుగా ఉన్న నీటి సమస్యను తీర్చిన మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డిలకు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దామరగిద్ద మాజీ సర్పంచులు రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా, వెంకటేశం గుప్తా మధుసూదన్ రెడ్డి మల్లారెడ్డి మద్దెల శ్రీనివాస్ రవీందర్ రెడ్డి ప్రతాపరెడ్డి ప్రభు గుప్తా జగన్ గౌడ్ రవీందర్ గౌడ్ నడిమొల్ల మహేందర్ దొడ్డి మల్లేష్ ఏర్పుల అంజయ్య మార్చన్పల్లి రామచంద్రయ్య దొడ్డి అంజయ్య తాళ్లపల్లి నర్సింలు డప్పు రాజు నర్సింలు మంగలి అంజయ్య తెలుగు రాములు తెలుగు మహేందర్ బేకరీ సంజీవ గణపురం శేఖర్ కనకమామిడి రామకృష్ణ మాచన్ పల్లి యాదయ్య పోతురాజు నవీన్ చల్ల మల్లేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డ్ కాలనీలో సమస్యలు పరిష్కరించండి

**- మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన కాలనీ యువకులు**



**చేవెళ్ల జనవరి 13 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిదిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ పరిదిలోని సమస్యలను పరిష్కరించాలని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ కు కాలనీ యువకులు వినతిపత్రం అందజేశారు. కాలనీ అనుకొని ఉన్న కూరగాయల మార్కెట్లో పేరుకుపోయిన చెత్త ప్లాస్టిక్ కవర్లను శుభ్రం చేయాలని కోరారు. అలాగే మల్కాపూర్ రోడ్ లో డ్రైనేజీ కుండి పగిలి రోడ్డుపై మురుగునీరు చేరిందని దానివల్ల రోడ్డుపై వెళ్లేవారు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే డ్రైనేజ్ మరమ్మత్తులు చేయాలని వారు కమిషనర్ను కోరారు. సమస్యల పరిష్కారానికి కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ యువకులు పాల్గొన్నారు.

# శివయోగి సిద్ధ రామేశ్వర స్వామి జయంతి వేడుకలు



**శేరిలింగంపల్లి,జనవరి 14 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజక వర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కాలనీలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శ్రీ శివయోగి సిద్ధ రామేశ్వర స్వామి వారి 854 వ జయంతి వడ్డే ఓబన్న 219వ జయంతి లను పురస్కరించుకొని ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ... శ్రీ శివయోగి సిద్ధ రామేశ్వర స్వామి వారి ఆశీర్వాదాలు భారతదేశంలో నివసిస్తున్న భారతీయుల అందరి పైన ఉండాలని ఆ స్వామివారి ఆశీర్వాదాలతో అందరూ సుఖ సంతోషాలతో సంతోషంగా ఉండాలని కోరుకున్నారు ఈ జయంతి కార్యక్రమంలో అఖిలభారత వడ్డెర సంఘం శేరిలింగంపల్లి అధ్యక్షులు ముద్దంగుల తిరుపతి. రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షులు రవి,రేపన్ హనుమంతు,పల్లపు మల్లేష్,తాయప్ప,శ్రీను, హనుమంతు,మారుతి,శ్రీకాంత్ .హసేన్. ఉలుగయ్య ,దస్తప్ప,లక్ష్మణ్,రమేష్,వెంకటేష్ గార్లు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ గుడి అభివృద్ధికి విరాళాలు

**-ఒగ్గు కళాకారుల బృందానికి 35 వేలు అందజేసిన మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి**

**-గుడి అభివృద్ధికి 21 వేలు అందజేసిన బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి**





**చేవెళ్ల జనవరి 14(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని శ్రీ నల్ల పోచమ్మ గుడి బోనాల పండుగ సందర్భంగా ప్రతి ఏటా యధావిధిగా బోనాలకు ఒగ్గు కళాకారుల బృందానికి చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి 35 వేల రూపాయలు కమిటీ సభ్యులకు అందజేశారు. అలాగే నల్ల పోచమ్మ గుడి అభివృద్ధి కొరకు బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి 21 వేలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ అభివృద్ధి కొరకు విరాళం అందజేసిన మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి అనంత్ రెడ్డి లకు నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. విరాళాలు అందజేసిన వారికి గుడి కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నాగసముందర్ గ్రామంలో భోగి మంటలు.



**ధారూర్ జనవరి 14 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కొలి వెంకటే శ్వం .గ్రామ ఉపసర్పంచ్ మదారి సంగీత యాదప్ప. వార్డు మెంబర్లు బండారి శేఖర్. బేగరి రవీం దర్. లతో కలిసి భోగి మంటలు అంటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ ంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని సిరిసంపదలు పండి అం దరూ ఆనందంగా ఉండాలని ఆయన కోరుక ఎన్నా రు. ఈ కార్యక్రమంలో కమ్మరి దశర థం. సాలె సాయిలు. కొత్త గంగరాజు. కొత్త కృష్ణ. ఊ రడి అనిల్. గోనెల మల్లేష్. కొత్త వీరేశం . వాలిగిరి తిరుపతి. బండారి యాదప్ప. బం డారి శివ కుమార్. గొల్ల శ్రీనివాస్. బండారి మ హేష్. కత్తెర లక్ష్మణ్. బోయిని ప్రవీణ్. బండారి అంజిలప్ప. తానేం శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు

# సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**- పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,జనవరి 14 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు,ప్రజాప్రతినిధులకు,కార్పొరేటర్లకు, నాయకులకు, కార్యకర్తలకు,పాత్రికేయ మిత్రులకు,అధికారులకు, అనాధికారులకు,మిత్రులకు, శ్రేయాభిలాషులకు బంధుమిత్రులు,కుటుంబ సభ్యులతో కలిసి మీరు ఆనందోత్సాహాల మధ్య సంక్రాంతి పండగను జరుపుకోవాలాని మనసారా కోరుకుంటూ సంక్రాంతి పండుగ ?శుభాకాంక్షలు? తెలియజేసిన పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. సంక్రాతి అంటే తెలుగు ప్రజల పెద్ద పండుగ అని వరుసగా నాలుగు రోజుల పాటు ఈ పండుగని జరుపుతారు అని. సంక్రాంతి రోజులలో పిండివంటలని తయారు చేయడం ఆనవాయితీ అని సంక్రాంతి రాక ముందే అనేక రకాల పిండి వంటలని తయారు చేస్తారు అని అలానే కొత్త బట్టలు ధరించి ఈ పండుగను ఘనంగా చేస్తారు అని పండుగ అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియజేసారు. అలానే చాలా మంది పితృదేవతలకు తర్పణాలు వదుల ం తారు అని అలానే సంక్రాంతి అంటే గంగిరెద్దుల విన్యాసాలు, చక్కగా అలంకరించిన గంగిరెద్దులను ఇంటింటికీ తిప్పుతూ,డోలు,సన్నాయి రాగాలకు ఆ ఎద్దులు నాట్యం చేస్తాయి అని ఇది కూడా కేవలం సంక్రాంతి నాడే చూడగలిగే దృశ్యం. ఇక మరో ప్రత్యేకం ఏమిటంటే హరిదాసులు. గొబ్బిళ్ళతో ఇంటి ముందరి భాగాన్ని అలంకరించి హరిని కీర్తించే భక్తులకు సాక్షాత్ కృష్ణుడే హరిదాసు రూపంలో వస్తాడని సంకేతం అని ఆధ్యాత్మిక గీతాలని పాడుతూ గజ్జెలతో నాట్యం చేస్తున్నప్పుడు చూస్తే ఎంతో రమణీయంగా ఉంటుంది అని పెద్దలు కూడా పిల్లల తో కలిసి గాలిపటాలని ఎగురవేస్తారు అని ఇవన్నీ చూస్తే చూడ ముచ్చటగా ఉంటుంది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియజేసారు.

# రాజ్యాధికారం వైపు యాదవులు అడుగులు వేయాలి:

**-మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

**-బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,జనవరి 14 (ప్రజాజ్యోతి):** యాదవులు రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ అన్నారు. హైదారాబాద్ హబ్సిగూడ లోని ఏఎన్ఆర్ గార్డెన్ లో యాదవ విజన్ కిరణ్ యాదవ్,మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్,చిన్న శ్రీశైలం యాదవ్ ,జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, హైదరాబాద్ ఎంపీ కంటెస్టెంట్ గడ్డం శ్రీనివాస్ యాదవ్, అంబర్పేట్, శ్రీనివాస్ యాదవ్, పృథ్వీరాజ్ యాదవ్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి న నూతనంగా ఎన్నికైన సర్పంచులను సన్మాన కార్యక్రమానికి అతిథిగా హాజరయ్యారు. మాజీ మంత్రి కృష్ణ యాదవ్,సర్పంచిల పురం వ్యవస్థాపక అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవ్,గెస్ట్ సైడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంపీ కృష్ణ యాదవ్ ఈ కార్యక్రమంలో సర్పంచులుగా గెలిచిన యాదవులను అభినందించారు . అదే విధంగా రాబోవు జడ్పిటిసి ఎంపిటిసి ఎలక్షన్లో యాదవులే అత్యధిక స్థానాలు గెలుచుకోవాలని అన్నారు. నూతన యాదవ సర్పంచులను పునాదిగా స్వీకరించి ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకుని దాన్ని పిల్లర్లుగా భావించి తదుపరి అసెంబ్లీ ఎన్నికల్లో మన సత్తా చాటి దాన్ని ఇంటి పైకప్పుగా భావించి తదుపరి రాష్ట్ర రాజ్యాధికారాన్ని ఇల్లుగా భావించి ఈ రాజ్యానికి యాదవుడైన మాధవ సేవలు చేయాలని అన్నారు. మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్, లలిత యాదవ్, ఈ సందర్భ ంగా యాదవ జేఏసీ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... బీపీ మండల్ ఆశయ సాధన కోసం యాదవులు కృషి చేయాలన్నారు. బీపీ మండల్ ఆశయా లను గ్రామ గ్రామాన తీసుకెళ్తే బీసీల రాజ్యాధికారం వస్తుందన్నారు. యాదవ సర్పంచుల విజన్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్ శ్రీనివాస్ యాదవ్, యాదవ జేఏసీ వైస్ చైర్మన్ చిలుకల శ్రీనివాస్ యాదవ్,యాదవ జేఏసీ ఉపాధ్యక్షుడు అల్లాడి శరత్ కుమార్ యాదవ్,ప్రధాన కార్యదర్శి బీనవేని మల్లేష్ యా దవ్,యువజన విభాగం అధ్యక్షుడు గంగుల మధు యాదవ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజి యాదవ్,మీడియా కన్వీనర్ ప్రశాంత్ యాదవ్,పలువురు యాదవ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల ఆదరణ పొందుతున్న గోద్రెజ్ యమ్మీజ్ స్టీమ్ 2.0

**- సంక్రాంతి సందడిలో మారుతున్న నగర ఆహార అలవాట్లు**

**- భోగి నుంచి ముక్కనుమ వరకు చిరుతిళ్ల హంగామా**

**సోమాజిగూడ, జనవరి14(ప్రజాజ్యోతి ) :** భోగి నుంచి ముక్కనుమ వరకు సంక్రాంతి పండుగ రోజుల్లో హైదరాబాద్‌లోని ఇళ్లు, కాలనీలు ప్రత్యేక సందడితో కళకళలాడుతున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులు ఊర్ల నుంచి చేరుకోవడంతో ఇళ్లు జనంతో నిండిపోతున్నాయి. టెర్రాసులు గాలిపటాల పోటీలకు వేదికలుగా మారగా, సాయంత్రాలు చిరుతిళ్లతో మరింత ముచ్చటగా గడుస్తున్నాయి. పండుగ వేళ నగరవాసుల ఆహార అలవాట్లు కూడా మారుతున్నా యని తాజా అధ్యయనాలు సూచిస్తున్నాయి. గోద్రెజ్ యమ్మీజ్ స్టీమ్ 2.0 నివేదిక ప్రకారం, హైదరాబాద్‌లో 41 శాతం మంది పండుగ సమయంలో ఫ్రోజన్ స్నాక్స్‌ను ఎక్కువగా తీసుకుం టున్నట్లు వెల్లడైంది. బంధువుల రాకపోకలు, టెర్రస్‌పై ఎక్కువ సమయం గడపడం వల్ల త్వరగా తయారయ్యే, వేడిగా తినగల రుచికరమైన ఆహారానికి డిమాండ్ పెరిగింది. దీంతో సంక్రాంతి టేబుల్‌పై స్వీట్లు, చిన్న భోజనాల మాదిరిగిన స్నాక్స్ తప్పనిసరిగా చోటు దక్కించుకుంటున్నాయి. ఎక్కువ సమయం వంటకు కేటాయించలేని పరిస్థితుల్లో, సులభంగా సిద్ధమయ్యే చిరుతిళ్లు పండుగ ఆనందానికి మరింత రుచిని జోడిస్తున్నాయి.



# జర్నలిస్టుల అక్రమ అరెస్టును ఖండించిన సీనియర్ జర్నలిస్టు తడక నర్సింహా

**- తెలంగాణలో స్వేచ్ఛగా జర్నలిస్టులు పనిచేసే పరిస్థితి లేదా....?**

**- జర్నలిస్టుల రక్షణ కోసం చట్టం తేవాలి**



**మహేశ్వరం జనవరి 14,(ప్రజా జ్యోతి)**ఎన్ టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్టును సీనియర్ జర్నలిస్టు తడక నర్సింహా ఖండించారు. ఈ సందర్భంగా తడక నర్సింహా మాట్లాడుతూ తెలంగాణలో స్వేచ్ఛగా జర్నలిస్టులు పనిచేసే పరిస్థితి లేదా....? అని ఆయన ప్రశ్నించారు. జర్నలిస్టులు తప్పు చేస్తే నోటీసులు ఇచ్చి విచారణ జరిపించి తప్పుంటే అరెస్టు చేయాలని కానీ అలా కాకుండా ఇష్టానుసారంగా దొంగల లాగా జర్నలిస్టులను అరెస్టు చేయడం దారుణమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల రక్షణ కోసం వెంటనే చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వం కాకుండా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే కేంద్రం జర్నలిస్టుల కోసం రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని తడక నరసింహ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. వార్తలు రాసిన జర్నలిస్టును అరెస్టు చేస్తే రాబోయే రోజుల్లో జర్నలిస్టుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే జర్నలిస్టులను విడుదల చేయాలని జర్నలిస్టుల సంక్షేమానికి జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేకంగా చట్టాలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన మరోసారి విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టులు పనిచేస్తారని జర్నలిస్టు ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం మాత్రమే పాటుపడతారని అలాంటి జర్నలిస్టులపై అక్రమ కేసులు పెడితే ఎలా అని ఆయన ప్రశ్నించారు.

# జిల్లెల్లగూడ చందన చెరువు కట్ట వద్ద అగ్నిప్రమాదం

**-ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం**





**మహేశ్వరం, జనవరి 14,(ప్రజా జ్యోతి)** హైదరాబాద్ కమిషనరేట్, మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చందన చెరువు కట్ట ప్రధాన రహదారి వద్ద శంషాబాద్ జోన్ బడంగ్పేట్ సర్కిల్ జిల్లెల్లగూడలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదకర పరిస్థితి ఏర్పడింది. చెరువు కట్ట చుట్టూ భారీగా పేరుకుపోయిన ప్లాస్టిక్ వస్తువులు,చెత్తాచెదారం, అలాగే కట్టకు ఇరువైపులా ఏర్పాటు చేసిన వ్యాపారాలు చెత్తను నిర్లక్ష్యంగా పారవేయడంతో ఒక్కసారిగా చెత్తలో భారీగా మంటలు చెలరేగాయి మంటల సమీపంలోనే ఒక మెకానిక్ షెడ్తో పాటు పెద్ద మొత్తం లో పాత టైర్ల గోదాం ఉండటంతో, కొద్దిసేపు ఆలస్యం జరిగి ఉంటే భారీ అగ్ని ప్రమాదం సంభవించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనను గమనించిన అక్కడ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది నర్సింగ్ రావు, కృష్ణ, గణేష్, అశ్వక్ వెంటనే స్పందించి మంటలను ఆర్పే ప్రయత్నం చేయడంతో పాటు ఫైర్ స్టేషన్కు సమాచారం అందించారు. ట్రాఫిక్ సిబ్బంది సకాలంలో స్పందించడంతో తప్పిన పెను ప్రమాదం ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి చెరువు కట్ట పరిసరాల్లో చెత్త వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, శాశ్వత పరిష్కారాలు అమలు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# కన్నుల పండుగగా గోదాదేవి--రంగనాయకుల కల్యాణం

**గోదా--రంగనాయకుల కల్యాణానిక**

**ప్రత్యేక అలంకరణలో స్వామివారు**

**కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించిన భక్తులు**

**గోదాదేవి--రంగనాయకుల కల్యాణోత్సవాన్ని**

**భక్తిశ్రద్ధలతో తిలకిస్తున్న భక్తులు**





**బోయిన్ పల్లి, జనవరి 14 (ప్రజా జ్యోతి):** బోయినపల్లి ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన న్యూ సిటీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం గోదాదేవి--రంగనాయకుల కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కల్యాణ మహోత్సవం భక్తుల సమక్షంలో కన్నుల పండుగగా సాగింది. ఈ సందర్భంగా ఆలయంలో ముప్పై రోజుల పాటు పాశురాల అనుసంధాన కార్యక్రమం నిర్వహించారు. ధనుర్మాసం నెలాఖరులో గోదాదేవి--రంగనాయకుల స్వామి కల్యాణాన్ని ఘనంగా జరపడం ఆలయ సంప్రదాయంగా కొనసాగుతోంది. సాయంత్రం జరిగిన దివ్య కల్యాణాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించారు .ఆలయ ప్రధాన అర్చకులు పవన్ స్వామి నేతృత్వంలో అర్చకులు, వేదపండితుల బృందం వేదమంత్రోచ్చారణలతో వివాహ మహోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల దంపతులు కన్యాదాతలుగా వ్యవహరించారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా 'నమో వెంకటేశాయ', 'జై శ్రీమన్నారాయణ' నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగిపోయింది. కీర్తనలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తులు ఈ దివ్యోత్సవాన్ని దర్శించి పునీతులయ్యారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# ఘనంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం..



**కీసర-దమ్మాయిగూడ, జనవరి 14 (ప్రజాజ్యోతి)** ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని సీతారామ నిలయం, పీఎస్ రావు నగర్, అయ్యప్ప కాలనీ, భోజనపల్లిలో బుధవారం గోదా రంగనాథ స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భోజనపల్లి శ్రీనివాసాచార్యులు, సుందరాచార్య స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధల మధ్య వైదిక సంప్రదాయాలకు అనుగుణంగా సాగింది. తొలుత ఎదుర్కోళ్ల ఘట్టాన్ని వైదిక మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని దర్శించుకునేందుకు ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కళ్యాణ ఘట్టం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. దమ్మాయిగూడ, చీర్యాల, కీసర ఏరియా లతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి మరింత వైభవాన్ని చేకూర్చారు. ఈ సందర్భంగా సుందరాచార్య స్వామి మాట్లాడుతూ..ధనుర్మాసం భక్తి, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే పవిత్ర కాలమని పేర్కొన్నారు. ఈ మాసంలో గోదాదేవి రంగనాథ స్వామిని వివాహం చేసుకోవాలనే సంకల్పంతో నిర్వహించే పూజలు భక్తుల కోరికలను నెరవేర్చుతాయని తెలిపారు. గోదా రంగనాథ స్వామివారి కళ్యాణాన్ని దర్శించుకోవడం వల్ల కుటుంబాల్లో శాంతి, సుఖసంతోషాలు నెలకొంటాయని, సమాజంలో ధార్మిక భావనలు మరింత బలపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ధనుర్మాస ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఓ వరం

**లబ్ధిదారునికి ఎల్ఓసి పత్రాన్ని అందజేసిన బండి రమేష్**



**కూకట్ పల్లి, జనవరి 14 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ కు చెందిన మచ్చ నరేష్ తండ్రి మచ్చ బాలమైసయ్య (32) బ్రెయిన్ స్ట్రోక్ వలన పెరిలాసిస్ రావడం తో నిమ్స్ హాస్పిటల్ లో చేరారు. వారి సోదరుడు సురేష్ కూకట్ పల్లి లోని గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కార్యాలయంలో సంప్రదించగా వెంటనే వెంకటేశ్వరరావు బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిది కి దరఖాస్తు చేయించారు. ప్రభుత్వ పెద్దల సహకారంతో వారికి ఎల్ ఓ సి ద్వారా రూ. 1.50 వేల రూపాయలు మంజూర్ చేయించారు. ఆ మంజూర పత్రాన్ని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చేతుల మీదుగా వారి భార్య సౌజన్య, తల్లి ముత్తమ్మ కు అందజేశారు. ఈ సందర్భంగా వారి భార్య, తల్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి, గొట్టుముక్కల వెంకటేశ్వర రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాజీవ్ గాంధీ నగర్‌లో భారీ అగ్నిప్రమాదం

**భయాందోళనకు గురైన స్థానిక ప్రజలు**

**కమర్షియల్ సిలిండర్ లను రి ఫీలింగ్ చేయడం వలన ప్రమాదం చోటుచేసుకుంది**

**బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి**

**కూకట్‌పల్లి, జనవరి 14 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గం, ప్రశాంతి నగర్ రాజీవ్ గాంధీ నగర్‌లో మంగళవారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక మొబైల్ షాప్ నిర్వాకుడు గత రెండు సంవత్సరాలుగా మొబైల్ షాప్ నిర్వహిస్తూ, దాని వెనుక భాగంలో అక్రమంగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు రీఫిలింగ్ చేస్తున్న సమయంలో మంటలు చెలరేగినట్లు సమాచారం. ఈ ఘటనలో 20 కి పైగా గ్యాస్ సిలిండర్లు పేలిపోవడంతో భారీగా మంటలు వ్యాపించి పరిసర ప్రాంతాల్లో తీవ్ర భయాందోళన నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అదృష్టవశాత్తు ప్రాణ నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ, అక్రమంగా గ్యాస్ సిలిండర్లు నింపడం వల్లే ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# క్రీడల్లో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్తు

**- చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం**



**మొయినాబాద్ జనవరి 14 (ప్రజా జ్యోతి)** క్రీడల్లో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేస్ రత్నం అన్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సురంగల్ గ్రామానికి చెందిన యువ నాయకుడు, బిజెపి మండల కార్యదర్శి గుమ్మల్ల సీతారాంరెడ్డి, ఆయన సోదరుడు గుమ్మల్ల విక్రం రెడ్డి ఏర్పాటుచేసిన సురంగల్ ప్రీమియం లీగ్ సీజన్ 4 టోర్నమెంట్ గత రెండు రోజులుగా నిర్వహించారు. టోర్నమెంట్లో నాలుగు చెట్లు పాల్గొనగా కెప్టెన్స్ -11 జట్టు మరియు ఆర్కేరైస్ జట్టు ఫైనల్ కు చేరుకున్నాయి. రెండు జట్లు హొరవూరిగా తలపడగా ఎనిమిది రన్స్ తేడాతో ఆర్కేరైస్ జట్టు పై కెప్టెన్ -11 జట్టు విజయం సాధించింది. టోర్నమెంట్ నిర్వహించిన గుమ్మల సీతారాంరెడ్డి విజేత జట్టుకు రు. 22,222 లు నగదు,షీల్డ్, రన్నర్ చెట్టుకు రు. 11,111 నగదు షీల్డ్ను ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కేసు రత్నం, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోవద పడతాయని చెప్పారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓటమిని గెలుపుకు నాదిగా స్వీకరించాలని చెప్పారు. క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఇదే క్రీడస్ఫూర్తితో ముందుకెళ్లాలని సూటచించారు. కార్యక్రమంలో నాయకులు ఎం శ్రీకాంత్,, మహేష్ రెడ్డి, ప్రశాంత్ గౌడ్, ప్రభు యాదవ్, పోతుల రాజు యాదవ్, కొంగరి నారాయణరెడ్డి, ఎండి షఫీ, పాల్గొన్నారు,

# మకర సంక్రాంతి అందరికీ సుఖసంతోషాలు కలిగించాలి

**రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు**



**మహేశ్వరం, జనవరి 14,(ప్రజా జ్యోతి)** మకర సంక్రా ంతి పండుగ ప్రజల అందరికీ సుఖసం తోషాలు కలిగించాలని మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహా రావు అన్నారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి పండుగ అందరికీ మంచి జర గాలని కలిసి రావాలని ఆర్థికంగా ఆరోగ్యంగా వ్యాపార పరంగా ఉన్నంత శిఖరాలకు ఎద గాలని నరసి ంహారావు ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగను ప్రజలు ఎంతో సంతో షంగా ఉత్సాహ ంగా జరుపుకుంటారని తెలంగాణలో పిండి వంటలు రకరకాల వంట కాలతో కుటుం బంలో అందరూ సంతోషంగా కలిసి సంక్రాంతి పండుగ నిర్వహించ ుకుం టారని ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాన్ని ఇవ్వాలని నరసింహారావు భగవంతుని ప్రార్థించారు.

# పెట్రోల్ బంకుల యాజమాన్యానికి ఎమ్మెల్యే హెచ్చరిక టు వీలర్ పై వచ్చిన వారికి ఎలిమెంట్ ఉంటేనే పెట్రోల్ పోయండి

## రోడ్డుపైకి నో హెల్మెంట్ నో ఎంట్రీ

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**




**శంకర్ పల్లి జనవరి 14 (ప్రజా జ్యోతి )** శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని ఫ్యూచర్ సిటీ శంకర్పల్లి పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం నాడూాతీతీఅజహూశ్రీఅజవ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాచేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్ పల్లి వాహనదారులకు ఎమ్మెల్యే పోలీసులకు 100 హెల్మెట్లను అందజేస్తా అని చెప్పారు.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్క మానవుడు పాటించాల్సిందే ముఖ్యంగా వాహనాలు ఇవ్వడం నేరమని చెప్పారు. 18 సంవత్సరాల నిండిన తర్వాత లైసెన్స్ తెచ్చుకొని రోడ్డుపైన వాహనం నడపాలని హెచ్చరించారు. పోలీస్ రూల్స్ కు ఎవరు కూడా వ్యతిరేకించకుండా వారికి సహకరించి ట్రాఫిక్కు నిబంధనలను పాటించాలని కోరారు. అనంతరం రైతులతో మాట్లాడి ఉల్లి ధర గిట్టుబాటు ఉందా లేదా అని అడిగి తెలుసుకున్నారు.రైతులకు శంకర్పల్లి మార్కెట్ ఎప్పటికీ అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మార్కెట్ కమిటీ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మాజీ గుడ్ మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ధర్మాన్న గారి వెంకట రెడ్డి,గోపులారం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ప్రశాంత్ ,మల్లేష్, సంకేపల్లి సర్పంచ్ శ్రీనివాస్ అంతప్ప గూడ మాజీ ఎంపీటీసీ దశరథ్ మరియు వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# తెలుగు ప్రజలందరికి భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు

**- తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్**



**కూకట్ పల్లి, జనవరి 14 (ప్రజా జ్యోతి) :** తెలుగు ప్రజల పండుగలలో అత్యంత విశిష్టమైన భోగి, సంక్రాంతి, మకర సంక్రాంతి పర్వదినాల సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది రైతుల కష్టానికి ప్రతిఫలంగా నిలిచే పండుగగా, ప్రకృతి--మనిషి మధ్య అనుబంధాన్ని ప్రతిబింబించే మహత్తర పర్వదినంగా ఆయన పేర్కొన్నారు. మూడు రోజుల పండుగల్లో తొలి రోజు భోగి ధనుర్మాసానికి ముగింపు పలికే పర్వదినంగా, కొత్త జీవనానికి ఆహ్వానం పలికే శుభసూచకంగా భావిస్తారు. రెండోరోజు మకర సంక్రాంతి నాడు సూర్యుడు ఉత్తరాయణంలో ప్రవేశించడం ద్వారా ప్రజల జీవితాల్లో వెలుగు, సంతోషం, శుభఫలితాలు నిండాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకొని వ్యవసాయ రంగ అభివృద్ధికి అనేక సంస్కరణలు అమలు చేస్తోందని, రైతులు ఆనందంగా సంక్రాంతి పండుగను జరుపుకునేలా చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. కా ంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా, సాగునీటి ప్రాజెక్టులు, పంటలకు గిట్టుబాటు ధరలు వంటి అంశాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆనం దంగా వేడుకలు జరుపుకుంటూ, సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పేదలు, రైతుల, కార్మికుల జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. చివరిగా భోగి, సంక్రాంతి, మకర సంక్రాంతి పర్వదినాలు ప్రతి ఇంటా ఆనందాన్ని, ఐక్యతను, శ్రేయస్సును నింపాలని కోరుకుంటూ మరోసారి రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# మాదకద్రవ్యాల పై ఉక్కుపాద మోపిన కూకట్ పల్లి పోలీసులు

**చాకచక్యంగా వ్యవహరించి 21 కిలోల గంజాయి, ఒక మొబైల్ స్వాధీనం**







**కూకట్ పల్లి,జనవరి 14 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై పోలీసు లు చాకచక్యంగా వ్యవహరించి 21 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ కొండలరావు తెలిపారు. మంగళవారం రాత్రి ఒడిశా రాష్ట్రం నుండి మహా రాష్ట్ర నుండి పూణేకు గంజాయి తరలిస్తున్నారన్న పక్కా సమాచారం అందిన నేపథ్యంలో, కూకట్ పల్లి జోన్ పోలీసు కమిషనర్ రితిరాజ్ ఆదేశాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాలానగర్ సహాయ పోలీసు కమిషనర్ నరేష్ రెడ్డి మార్గదర్శకత్వంలో, కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ అధికారి సుబ్బారావు పర్యవేక్షణలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ కొండలరావు, మాదక ద్రవ్యాల నియంత్రణ విభాగం ఇన్‌స్పెక్టర్ రవి, అధికారి నర్సింహులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ క్రమంలో మహారాష్ట్ర రాష్ట్రం పూణేకు చెందిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి ఇరవై ఒక్క కిలోల మూడు వందల యాభై గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విచారణలో వారు ఒడిశా రాష్ట్రంలోని బరంపూర్ ప్రాంతం నుండి గంజాయిని పూణేకు అక్రమంగా తరలిస్తున్నారని, వారి వద్ద నుండి ఒక మొబైల్ ఫోన్‌ను కూడా స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. సమాచారం అందించిన వ్యక్తులను, అలాగే ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న పోలీసు అధికారులను ఉన్నతాధికారులు అభినందించినట్లు డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ కొండలరావు తెలిపారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**-బిజెపి నేత డాక్టర్ వైభవ్ రెడ్డి**
**-పరమన్న చారిటబుల్ ట్రస్ట్ పెద్దోళ్ల దయాకర్ ఆధ్వర్యంలో వన్డే క్రికెట్ టోర్నమెంట్**





**చేవెళ్ల జనవరి 14(ప్రజా జ్యోతి):** క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని బిజెపి నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని రామన్నగూడ వార్డులో పరమన్న చారిటబుల్ ట్రస్ట్ పెద్దోళ్ల దయాకర్ ఆధ్వర్యంలో వన్డే క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా బిజెపి నేత డాక్టర్ వైభవ్ రెడ్డి పాల్గొని టాస్ వేసి టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతంలో టోర్నమెంట్ నిర్వహించిన పరమన్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దోళ్ల దయాకర్ ను అభినందించారు. దయాకర్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత క్రీడాకారుల కోసం టోర్నమెంట్లు నిర్వహిస్తానన్నారు. క్రీడాకారులకు తనవంతు ప్రోత్సాహం అందిస్తానన్నారు. అనంతరం గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జననేత ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలు

**- తలకొండపల్లిలో అందరినీ ఆకట్టుకున్న ఉప్పల ప్రీమియర్ లీగ్**
**-గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేసిన ఉప్పల వెంకటేష్**







**తలకొండపల్లి జనవరి14 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలు బుధవారం కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభిమానులు,కార్యకర్తలు,నాయకులు, యువకులు, మహిళలు ఘనంగా నిర్వహించారు.జన్మదినం పురస్కరించుకొని ఉప్పల వేంకటేశ్ బుధవారం తలకొండపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజ లునిర్వహించారు.అనంతరం కడ్తాల్,ఆమన గల్,మాడ్గుల్,వెల్దండ,కల్వకుర్తితో పాటు తలకొండపల్లి మండల కేంద్రములో అభిమానులు,కార్యకర్తలు, నాయకులు ,యువ కులు ఎర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ హాజరై కేక్ కట్ చేసారు.ఆయన జన్మదినం పురస్కరించుకొని కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సంక్రాంతి పండుగ కానుకగా ఆడపడుచులకు ముగ్గుల పోటీలు నిర్వహించి మొదటి బహుమతిగా రూ. 3 వేలు పట్టుచీర,రెండవ బహుమతిగా రూ. 2వేలు పట్టుచీర దానితో పాటు 5మంది ఆడపడుచులకు పట్టుచీర బహుమతులను ఆయా గ్రామాలలోని బిఆర్ఎస్ నాయకులు ఆడపడుచులకు బహుమతి ప్రదానం చేశారు.అలాగే గత వారం రోజులుగా తలకొండపల్లి మండల కేంద్రంలో ఉప్పల వెంకటేష్ జన్మదినం పురస్కరి ంచుకొని ఉప్పల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ టోర్నమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా అందరినీ ఆకట్టుకున్నది.క్రికెట్ టోర్నమెంట్లో 84జట్లు పాల్గొన్నాయి.అయితే బుధవారం ఉప్పల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ తుది పోరు నిర్వహించారు.ఫైనల్ మ్యాచ్‌లో తలకొండపల్లి తలకొండపల్లి గన్,కల్వకుర్తి 11బుల్లెట్లో తలపడగా తలకొండపల్లి గన్ ఘన విజయం సాధించింది.ఈ సందర్భంగా ఉప్పల ప్రీమి యర్ లీగ్‌లో విజయం సాధించిన మొదటి విజయంగా తలకొండపల్లి గన్,రెండవ విజేతగా కల్వకుర్తి 11బుల్లెట్,మూడవ విజేతగా ఆకుతోటపల్లి విజయం సాధించాయి.ఈ బహు మతులు అందజేయడానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముఖ్య అతిథులుగా హాజరై నియోజకవర్గస్థాయి ఉప్పల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటులో గెలుపొందిన మొదటి విజేత తలకొండపల్లి గన్ క్రీడాకారులకు షీల్డ్‌తో పాటు రూ. 50 వేల రూపాయల నగదు,రెండవ బహుమతిగా కల్వకుర్తి 11 బుల్లెట్ క్రీడాకారులకు షీల్డ్ తో పాటు రూ. 30వేల రూపాయలు,మూడో బహుమతిగా ఆకుతోటపల్లి క్రీడాకారులకు షీల్డ్‌తో పా టు రూ. 20వేల నగదును క్రీడాకారులకు నాయకులతో కలిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వేంకటేశ్ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడాకారులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని క్రీడలతోనే మానసికల ఉల్లాసం లభిస్తుందన్నారు.క్రీడాల ద్వారా స్నేహభావం పెంపొందుతుందని ఆయన కొనియాడారు.గ్రామీణ స్థాయిలోని క్రీడాకారులందరూ ఉత్తమ స్థాయిని కనబ రిచినందుకు వారికి ఆయన అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఐపీఎస్ స్వేరో సర్కిల్ అధినేత బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ ప్రావీన్ కుమార్,ఆపోహ్ రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సలహాదారులు ఉప్పల మంజు ల,ఉప్పల ట్రస్ట్ డైరెక్టర్లు ఉప్పల ఆఖీల్,డాక్టర్ అనిల్,నాయకులు తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ,మాజీ ఎంపీపీ తిరుమని నిర్మల శ్రీశైలం గౌడ్,తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేకర్ యాదవ్,మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య,ఉపసర్పంచ్ నూకం కో టేశ్వర్,మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్,నాయకులు విజయ్ కుమార్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచ్‌లు మరియు వార్డు సభ్యులు ,నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి పథకం లబ్ధిదారులకు పత్రాల అందజేత



**యాలాల్ జనవరి 14 ప్రజా జ్యోతి** యాలాల మండలం పరిధిలో తిమ్మాయిపల్లి గ్రామంలో గృహ జ్యోతి పథకం ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు సంబంధిత పత్రాలను సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొని లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజు ఉప సర్పంచ్నరసింహులుగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అప్పరెడ్డి గూడా గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్

**-క్రీడలతో మానసిక ఉల్లాసం పాటు గ్రామంలో పండుగ వాతావరణం**
**-అప్పరెడ్డి గూడా గ్రామ సర్పంచ్ కుప్పే అశోక్ గౌడ్ పద్మ**



**మొయినాబాద్ జనవరి 14 ( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల పరిధిలోని అ- ప్పారెడ్డి గూడ గ్రామంలో బుధవారం రోజు భోగి పండుగ సందర్భంగా గ్రామంలో ఉన్న యువతకి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన అప్పారెడ్డి గూడ గ్రామంలో సర్పంచ్ కుప్పే అశోక్ గౌడ్ పద్మ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి, చెడు వ్యసనాలకు బానిస కాకుండా యువత క్రీడలపై దృష్టి సారించాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహద పడతాయని చెప్పారు, క్రీడలలో గెలుపోటములు సహజమని, క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందని గ్రామ సర్పంచ్ కుప్పే అశోక్ పద్మ గౌడ్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గణేష్, కరణ్, అమిత్ జాదవ్, ఆంజనేయులు, సురేష్ అప్ప, మనప్ప, రాజశేఖర్, నర్సింలు, రాజు, శేఖర్, గ్రామంలో ఉన్న యువత తదితరులు పాల్గొన్నారు,

# సంక్రాంతి పండుగ అంటేనే ముగ్గు రంగుల సంబరాలు

**మోకిలా తాండ యువ నాయకుడు బాబు నాయక్**
**సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే ముగ్గుల పోటీలలో దేశభక్తిని కూడా చాట వచ్చునని మోకిల తాండ మహిళలు నిరూపించారు,**
**రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రాజ్ గోపాల్ గౌడ్....**





**శంకర్ పల్లి జనవరి 14 (ప్రజా జ్యోతి)** శంకర్పల్లి మండలం మోకిలా తాండ లో యువ నాయకులు బాబు నాయక్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ముగ్గుల పోటీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా ముగ్గుల పోటీలను 50 కి పైగా మహిళలు ముగ్గులను వేసి రంగుల అద్దారు.. దేశభక్తి నీ బ్రతిబింబించే ఆపరేషన్ సింధూర్ వంటి ప్రతిష్టాత్మక ఘటనలను కూడా కళ్ళకు కట్టే ముగ్గులు తీర్చిదిద్దారన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా సమీప గేటెడ్ కమ్యూనిటీలలో నివసించే విశ్రాంత ఐఏఎస్ అధికారిని పూర్ణిమ విచ్చేసి విజేతలను నిర్వహించారు, మొదటి బహుమతి సంధ్యా గ్రూప్ కు 50 వేల రూపాయలు, రెండో బహుమతి ఉమా గ్రూప్ కు 25వేల రూపా యలు, మూడో బహుమతి సొనాలికి 15000, నాల్గవ బహుమతి శివయ్యకు పదివేల రూపాయలు, ఐదవ బహుమతి పూర్ణిమకు 5000 రూపాయల చెక్కులను అందజేశారు. అనంతరం ముగ్గుల పోటీలో పాల్గొన్న గ్రామస్తులందరికీ స్వచ్ఛభారత్ స్ఫూర్తితో చెత్త డబ్బాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు మోకిలా సర్పంచ్ చంద్రశేఖర్, మోకిలా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌండ్ల సత్యం,సర్పంచ్ శాంతమ్మ, వార్డు మెంబర్లు భాజపా జిల్లా మండల నాయకులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరియు బాకారం గ్రామ ప్రజలకు సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు బాకారం 1 వ వార్డ్ సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి

### సంస్కృతి, సంప్రదాయాలు, మమకారానికి ప్రతీక సంక్రాంతి
### ప్రతి కుటుంబం సంక్రాంతి, కనుము పండుగలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్ష

**మొయినాబాద్ జనవరి 14 (ప్రజాజ్యోతి):** సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజ లకు, బాకారం గ్రామ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు, చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ నాయకులు,బాకరం1వర్డ్ సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలి పారు. నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ...మన సంస్కృతి, సంప్రదాయా ల కు సంక్రాంతి నిద ర్శనం అన్నారు. సొంత గ్రామాలపై మమకారానికి సంక్రాంతి ప్రతీక అని ఆయన పేర్కొ న్నారు. భోగి మంటలు, రంగవల్లులు,హరిదాసుల కీర్తనలు,గంగిరెద్దుల ఆట లు, గాలిపటాలు, పంటల పచ్చ దనంతో సంక్రాంతి శోభను సంతరించుకున్నాయని తెలిపా రు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సం క్రాంతి,కనుము పండుగలను సంతోషంగా జరుపుకో వాలని ఆకాంక్షిం చారు. ప్రతి ఇంటా సంతోషం వెల్లు విరియాలని ఆ భగవంతుడిని వేడుకుం టు న్నాను అన్నా రు. తెలుగుదనాన్ని ప్రపంచానికి చాటే ఈ పండుగ ప్రతి ఇంట్లో ఆనందం నింపాలని ఆకాం క్షించారు. సంప్రదాయ విలు టవలు కాపాడుతూ ప్రజలంతా ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషా లతో పండుగ జరుపుకోవాలని



చేవెళ్ల నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాకారం 1 వ వార్డ్ సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి కోరారు.

# జర్నలిస్టులపై దాడులేంటి

### -తీవ్రంగా ఖండించిన సీఐటీయు
### -మీడియా గొంతు నొక్కెప్రయత్నంలో ప్రభుత్వం!
### -సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

**తాండూరు జనవరి 14( ప్రజా జ్యోతి):–** జర్నలిస్టుల పైన ఆక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని కూని చేసినట్లేనని సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ విమర్శించారు. బుధవారం రోజు మీడియాతో మాట్లాడుతూ ఎన్టీవీ చీప్ కోఆర్డినేటర్ ను అరక్రమంగా అరెస్ట్ చేయడం అలాగే హైదరాబాద్లోని ప్రధాన కార్యాలయంలోకి చొరబడి సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేయడం ఏమిటని ప్రశ్నించారు. జర్నలిస్టులను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ లతో అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండింస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన తీసుకొస్తామని ప్రజలను నమ్మించి ఓట్లు వేసుకొని గద్దెనెక్కిన తర్వాత అక్రమ అరెస్టులు చేయడం ప్రజా ఉద్యమాలను ప్రశ్నించే గొంతుకలను కూడ వదలకుండా అక్రమంగా అరెస్టులు చేయడాన్ని అప్రజాస్వామికమని పేర్కొన్నారు. మీడియా గొంతు నొక్కాలని చూడటం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు.? ?మీడియా స్వేచ్ఛను దెబ్బ తీయాలని చుస్తే ఊర ు కోబోమన్నారు. ప్రజా స్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా రంగానికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. ఇలాగే జరిగితే ప్రజా సంఘాలు, మేధావులు, ప్రజలతో కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆందోళన పోరా టాలు పెద్ద ఎత్తున చేస్తామని హెచ్చరించారు.



## దుర్గం చెరువు గ్రామంలో క్రీడాకారులకు అన్నదాన కార్యక్రమం



**మోమిన్ పేట జనవరి 14 (ప్రజా జ్యోతి)**మోమిన్ పేట మండల పరిధిలోనిదుర్గం చెరువు గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న క్రికెట్ ఆడుతున్న యువకులకు మాజీ సర్పంచ్ హరిశంకర్, మై ఫ్రెండ్ హొటల్ యజమాని షరీఫ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఆటలపై పూర్తిగా దృష్టి సారించేలా ఈ ఏర్పాట్లు చేయడం జరిగింది అన్నారు. క్రికెట్ టోర్నమెంట్కు గ్రామ సర్పంచి లావణ్య మోహన్ అన్ని విధాలుగా సహకారం అందిస్తూ నిర్వహణ బాధ్యతలు. ఆట స్థలం, తాగునీరు, భోజనం, క్రమశిక్షణ వంటి అంశాలను స్వయంగా పర్యవేక్షించడం సంతోషించ దగ్గ విషయం అన్నారు అనంతరం సర్పంచ్ లావణ్య మోహన్ మాట్లాడుతూ గ్రామ యువతలో క్రీడా స్ఫూర్తి పెంచడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నామని తెలిపారు. నేడు క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఈరోజు జరగనుందని తెలిపారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను ప్రోత్సహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## మైలారం ముందలి తండాలో వాలీబాల్ టోర్నమెంట్

### -గ్రామ సర్పంచ్ శాంతి బాయ్,దేవేందర్ నాయక్

**ధారూర్ జనవరి 14 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని మైలారం ముందలి తండాలో గ్రామ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో వాలీబాల్ టోర్నమెంట్ను విజయవంతంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్కు గ్రామ సర్పంచ్ శాంతిబాయ్ దేవేందర్ ప్రధాన ప్రేరణగా నిలిచారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడం,యువతను మత్తుపదార్థాలు మరియు అసాంఘిక కార్యకలాపాల నుంచి దూరంగా ఉంచడం లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహించినట్లు సర్పంచ్ శాంతిబాయ్ దేవేందర్ నాయక్ తెలిపారు. టోర్నమెంట్లో చుట్టుపక్కల గ్రామాల నుంచి వివిధ జట్లు పాల్గొని ఉత్కంఠభరితంగా పోటీపడ్డాయి. ఫైనల్ మ్యాచ్ ప్రేక్షకులను అలరించే విధంగా సాగగా,విజేతలుగా నిలిచిన జట్లకు మొదటి 5551.రొండో బహుమతి 2501.నగదు బహుమతులు ట్రోఫీలను అందజేశారు. మొదటి బహుమతి ద్వితీయ బహుమతి మైలారం ముందలి తాండ కు చెందినవారు గెలుపొందారు. ఈ సందర్భంగా సర్పంచ్ శాంతి బాయ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ....."క్రీడలతో శారీరక ఆరోగ్యం మాత్రమే కాకుండా క్రమశిక్షణ,ఐక్యత కూడా పెరుగుతాయి. భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వార్డు సభ్యులు మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ మాజీ వార్డు సభ్యులు ప్రజా ప్రతినిధులు నాయకులు గ్రామ పెద్దలు,యువకులు,మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై టోర్నమెంట్ను విజయవంతం చేశారు. సర్పంచ్ శాంతిబాయ్ దేవేందర్ నాయకత్వాన్ని గ్రామస్తులు ప్రశంసిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు.



## రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

### -మోమిన్ పేట ఎస్ఐ అరవింద్



**మోమిన్ పేట జనవరి 14 (ప్రజా జ్యోతి)**రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలు అరికట్టవలసిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉందని మోనిపేట ఎస్సై అరవింద అన్నారు బుధవారం మోమిన్ పేట మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో క్రికెట్ ఆడుతున్న యువకుల వద్దకు మోమిన్పేట్ ఎస్సై అరవింద్ స్వయంగా వెళ్లి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, ప్రాణ నష్టం గురించి యువకులకు వివరించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, వేగంగా వాహనం నడపకూడదని, సెల్ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొని, రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటిస్తామని తెలిపారు. గ్రామంలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని గ్రామస్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య మోహన్, మాజీ సర్పంచ్ హరిశంకర్, మాజీ ఎంపిటిసి కుశాల్ కుమార్, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరుక్కుపోయిన బోరు మోటర్ ను వెలికి తీయించిన సర్పంచ్

### -రోడ్డు వెడల్పులో బయటపడ్డ పంపు మోటర్
### -రూ 50వేల రూపాయల వరకు ఆదా చేసాం
### -ఐనెల్లి సర్పంచ్ బి గోపాల్



**తాండూరు,జనవరి 14 (ప్రజా జ్యోతి):–** తాండూరు మండలం ఐనెల్లి గ్రామపంచాయతీ పరిధిలో ని గ్రామ శివారులో పదేళ్ల క్రితం మంచినీటి కోసం ఏర్పాటుచేసిన పంపు మోటార్ బోరు బావిలో ఇరుక్కుపోయింది. అప్పట్లో మంచినీటి సరఫరా సైతం నిలిచిపోవడంతో దానిని అక్కడే వదిలివేశారు. భూమిలోనే చొరబడి పోయిందని అనుకున్న తరుణంలో దానిని బయటికి తీసేందుకు ప్రస్తుత నూతన సర్పంచ్ బి గోపాల్ పలువు రు సహాయాన్ని తీసుకున్నారు. తాండూర్, చించొల్లి ప్రధాన రోడ్డు విస్తీర్ణంలో భాగంగా అప్పటి సర్పంచ్ పి గోపాల్ ద్వారా సమాచారం తెలుసుకున్న ప్రస్తుత సర్పంచ్ బి గో పాల్,ఉప సర్పంచ్ డి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకుడు హరీశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పేర్కం పల్లి గోపాల్, స్థానికుల సహాయంతో బోరు బావిలో ఇరుక్కుపోయిన మోటర్ పంపును వెలికి తీయించి ఔరా అనిపించారు. దీంతో ప్రస్తుత వేసవి కాలంలో మంచినీటి సరఫరా చేసేందుకు ఉపయోగపడటంతో పాటు రూ 50 వేల రూపాయల వరకు ఆదా కూడా అవుతుంది అన్నారు.

## ఉచిత విద్యుత్ తో పేద కుటుంబాలకు ఎంతో మేలు

### -గ్రామ సర్పంచ్ కొల్లి వెంకటేశ్వర్



**ధారూర్ జనవరి 14( ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో సర్పంచ్ కొల్లి వెంకటేశ్వర్. ఉప సర్పంచ్ మాదారి సంగీత యాదప్ప. తో కలిసి ఉచిత విధ్యుత్ పత్రాలను అందజేశారు. తెలంగాణా ప్రభుత్వం ఇచ్చిన హామిలలో భాగంగా గృహ జ్యోతి పథకాన్ని నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విధ్యుత్ అందించటం జరుగుతుందని వాడిన విధ్యుత్ బిల్లును ప్రభుత్వం నేరుగా విద్యుత్ సంస్థలకు చెల్లించటం జరుగుతుందని అయన అన్నారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క సంతకంతో సంక్రాంతి శుభాకాంక్షలతో ఈ పత్రం అందజేశారు. జీరో బిల్లు రానివారు మండల అభివృద్ధి కార్యాలయంలో జీరో బిల్లు కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ బేగారి రవీందర్. మధారి యాదప్ప. చేనగల గోపాల్. ఏరొళ్ల రత్నం. చెనగాళ్ల కృష్ణ. తదితరులు పాల్గొన్నారు.